# అభివృద్ధిని చూసి ఆదరించండి

- 'పల్లా'ను గెలిపిస్తే జనగామ మరింత అభివృద్ధి
- మహిళల సంక్షేమానికి ప్రత్యేక కృషి
- పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ
- బచ్చన్నపేటలో ఇంటింటా ప్రచారం

బచ్చన్నపేట, నవంబర్ 19 : తెలంగాణలో పదేళ్లుగా జరుగుతున్న అభివృద్ధిని చూసి జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి పల్లా నీలిమా అన్నారు. ఆదివారం సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మద్దికుంట రాధ, జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, సర్పంచులు ముశిని సునీతారాజుగౌడ్, ఖలీల్‌బేగం, కోనేటి స్వామి, మధుప్రసాద్, శివరాత్రి కవిత, పోచన్నపేట మాజీ సర్పంచ్ కాంసాని మమత, మహిళా నేతలు కొండి సుష్మావెంకట్‌రెడ్డి, వడ్డేపల్లి అనితా మల్లారెడ్డి, బాలమణి, బొమ్మెన అరుణ తదితరులు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్, టీడీపీలు చేయని అభివృద్ధి, సంక్షేమం కేవలం పదేళ్లలోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారని అన్నారు. మరో అవకాశం ఇస్తే ఐదేళ్లలో మరింత అభివృద్ధి జరిగే ఆస్కారం ఉందన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. జనగామ నుంచి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే ప్రతి గ్రామానికి మహిళా భవనంతో పాటు, వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నరెడ్ల బాల్‌రెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, మహేందర్ రెడ్డి, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సిద్ధిరాంరెడ్డి, ప్రతాపరెడ్డి, ఆజీం, వినోద్, సిద్ధులు, రాజు, కాశీపతి, ఆంజనేయులుగౌడ్, కక్కెర్ల రాజు, వేముల బాలరాజు, మమతరాజు పాల్గొన్నారు.



మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న పల్లా నీలిమ

## ఇంటింటికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

### తహసీల్దార్ విశాలాక్షి

బచ్చన్నపేట, నవంబర్ 19 : మండలాల్లోని అన్ని గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు స్లిప్పులు అందజేయాలన్నారు. రేపటి కల్లా పంపిణీ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆలింపూర్‌లో ఓటరు స్లిప్పులు పంచుతున్న బీఎల్‌వో

# మీ ఇంటికి పెద్ద కొడుకునైతా

- జనగామలోనే ఉండి సమస్యలు పరిష్కరిస్తా..
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా
- జనగామ కేసీఆర్ మానస పుత్రిక
- ఆదరిస్తే అభివృద్ధి చేస్తా
- స్వలాభం కోసమే పార్టీలు మారిన ప్రతాప్‌రెడ్డి
- జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం



ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి ప్రచారంలో పాల్గొన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు

జనగామ, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : 'ఇకపై నేను ఉండేది జనగామలోనే.. స్థిర నివాసముంటా.. రాత్రింబవళ్లు పిలిస్తే పలుకుతా.. ఆపద ఉంటే మీ ఇంటికి పెద్ద కొడుకునైతా.. నియోజకవర్గ అభివృద్ధి పనులకు పెద్దఎత్తున పైసలు తెచ్చి మీతో శభాష్ అనిపించుకుంటా.. నన్ను నమ్మండి.. ఓటేసి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే జనగామ రూపురేఖలు మారుస్తా' అని జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బతుకమ్మకుంటను మరింత అభివృద్ధి చేస్తా, రంగప్పచెరువును మరో సిద్దిపేట కోమటి చెరువులా ఆహ్లాద కేంద్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని 15,17, 25, 19, 24, 22 మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్లు మారబోయిన పాండు, బండ పద్మ, జూకంటి లక్ష్మి, బాల్దె కమలమ్మ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు రాకేశ్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ద్వారా ఇంటింటా ప్రచారం చేశారు. పల్లాకు ఆయా కాలనీవాసుల నుంచి అపూర్వ స్పందన లభించింది. మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. జై కేసీఆర్, జై పల్లా జయహో బీఆర్‌ఎస్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పల్లా ఇంటింటా కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ 30న జరిగే పోలింగ్‌లో బీఆర్‌ఎస్ పార్టీకి ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చిన సీఎం కేసీఆర్‌ను దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ అంటే తెలంగాణకు ఒక భరోసా.. ఒక నమ్మకం, నాయకత్వంపై ఒక విశ్వాసం అని అన్నారు.

### పార్టీలు మారే ఊసరవెల్లి కొమ్మూరి..

నాలుగు పార్టీలు మార్చిన ఊసరవెల్లి..రాజకీయ కుట్రలు, కుతంత్రాలు చేసే గుంటనక్క కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాకముందే కొమ్మూరికి టీఆర్‌ఎస్‌లో మంచి మంచి అవకాశాలు ఇచ్చి పార్టీ గౌరవిస్తే సొంత లాభం కోసం, వ్యాపారాలను చక్కదిద్దుకునేందుకు చాలా పార్టీలు మారినట్లు తెలిపారు. మొదట టీఆర్‌ఎస్, తర్వాత వైసీపీ, బీజేపీ, ఇప్పుడు కాంగ్రెస్ ఇలా ఊసరవెల్లి సిగ్గుపడేలా పార్టీలు మారుతూనే ఉన్నాడని ఎద్దేవా చేశారు. ఇక కొమ్మూరి తనది లోకల్ కాదంటున్నాడని, ఆయనది చేర్యాల అయితే, నాది తరిగొప్పుల పక్కన ఉన్న సోడషపల్లి గ్రామమని అన్నారు. ఇద్దరిదీ ఒకే ప్రాంతమైనప్పుడు ఆయన నన్ను స్థానికుడు కాదని ఎలా అంటాడని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పోలీసుల దెబ్బలు తిని జైలు జీవితం గడిపిన అసలు సిసలైన ఉద్యమకారుడినని తెలిపారు.

ఇక నుంచి నీలిమా మెడికల్ కాలేజీ, ఆస్పత్రి ద్వారా జనగామ నియోజకవర్గ ప్రజలకు ఎంత ఖర్చు అయినా ఉచిత వైద్య సేవలందించే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. కొమ్మూరి దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలే తప్ప నీతి మాలిన రాజకీయం చేయొద్దని హితవు చెప్పారు.

### కొమ్మూరికి ఓటేస్తే జనగామలో మళ్లీ రౌడీ రాజ్యం..

జిల్లా కేంద్రంలో వ్యాపారవేత్తలు, వాణిజ్య సంస్థల యజమానులు పదేళ్లుగా ప్రశాంతంగా ఉన్నారని, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరికి ఓటేస్తే జనగామలో మళ్లీ రౌడీ రాజ్యం వస్తదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ''తనను గెలిపిస్తే గల్లా ఎగరేసుకొని జనగామ వాడినని చెప్పుకునేలా చేస్తా.. యువత, విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇండస్ట్రీని నెలకొల్పుతా.. కొత్తగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరలోనే తెచ్చుకుందాం'' అని అన్నారు. ఫామ్ ఆయిల్ ఇండస్ట్రీ, రైస్ ఇండస్ట్రీ, నిరుద్యోగ నిర్మూలన కోసం ఐటీహబ్‌ను తెచ్చే ప్రయత్నం చేస్తానన్నారు. నర్సింగ్, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలను నిర్మాణం చేసుకుందామన్నారు. ఇంతకుముందు రూ.200 ఉన్న పింఛన్ రూ.2వేలకు సీఎం కేసీఆర్ చేశాడని తెలిపారు. ఇప్పుడు కేసీఆర్ రూ.5వేలకు పెంచారని తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18ఏళ్లు నిండిన వారందరికీ రూ.3వేల పింఛన్ ఇవ్వబోతున్నారని తెలిపారు. వచ్చే నెల నుంచి రూ.400కే గ్యాస్ బండ వస్తుందని, ఇలా పింఛన్, గ్యాస్, సన్నబియ్యం అన్ని సీఎం కేసీఆరే ఇస్తారన్నారు. జనగామ కేసీఆర్ మానస పుత్రిక అని, రాబోయే ఐదేళ్లలో సిద్దిపేటకు దీటుగా జనగామ రూపురేఖలను మారుస్తానని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ ప్రణాళికలను తయారు చేసుకొని సమగ్రాభివృద్ధి చేస్తానన్నారు. గెలుపుపై పూర్తి ధీమాగా ఉన్నానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పారు.

# సేవ చేస్తా.. ఆశీర్వదించండి

- నియోజకవర్గ ప్రజలకు నీలిమ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్య సేవలు
- బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాలలో విస్తృత ప్రచారం



శ్రేణులతో కలిసి లెమన్ టీ తాగుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, నవంబర్ 19 : జనగామ నియోజకవర్గంలోని ప్రజలకు తన నీలిమ హాస్పిటల్స్‌లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని, ప్రజాసేవ చేసేందుకు వచ్చానని, ప్రజలు తనను ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి రోజురోజుకూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం పల్లా చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బీడీ కాలనీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం చేర్యాల పాత బస్టాండ్ వద్ద ఓ సెలూన్‌కు సామాన్య వ్యక్తిగా వెళ్లి షేవ్ చేయించుకున్నారు. అనంతరం వీరభద్ర సినిమా టాకీస్ ప్రదేశంలోని రోడ్డు పక్కనే ఉన్న ఓ చాయ్ స్టాల్ వద్దకు వెళ్లి ప్రజలు, దుకాణదారులతో కలిసి లెమన్ టీ సేవించారు. ఈ సందర్భంగా షాపుల యజమానులను కలిసి బీఆర్‌ఎస్ పార్టీకి అండగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీడీ కాలనీలో జరిగిన ప్రచారంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల కోసం బ్రహ్మాండమైన మ్యానిఫెస్టో తయారు చేశారని, ప్రజలు దీవిస్తే వాటిని నెల రోజుల అనంతరం అమలు చేస్తాడన్నారు. గ్రామాల అభివృద్ధి చేసే బాధ్యత తనదని, బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేసే బాధ్యత ప్రజలదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తానన్నారు. ఘట్‌కేసర్‌లో ఉన్న తన వైద్య కళాశాల(నీలిమ)లో రేషన్ కార్డు తీసుకుపోతే జనగామ నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నాలుగు పార్టీలు మారాడని, ఆయన వల్లే చేర్యాల నియోజకవర్గం గల్లంతు అయ్యిందన్నారు. రానున్న ఎన్నికల్లో బరాబర్ ఓట్లు వేయండి, తాను బరాబర్ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణీశ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, బీఆర్‌ఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల సాయికిరణ్‌గౌడ్, నాయకులు గోనె హరి, వకుళాభరణం నర్సయ్యపంతులు, ఆది శ్రీనివాస్, కూరపాటి మధు, బుడిగె గురువయ్యగౌడ్, నాగమల్ల శ్రీనివాస్, అనిమల్ల శ్రీధర్, హతీక్ తదితరులున్నారు.

## బీఆర్‌ఎస్ వెంటే ఉంటాం : పెయింటర్స్



కార్మిక సంఘాల యువతకు కండువా కప్పుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులమై తామంతా బీఆర్‌ఎస్ వెంటే ఉంటామని జనగామ పట్టణ పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబా తెలిపారు. ఆదివారం విజయ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో బాబా ఆధ్వర్యంలో 150మంది పెయింటర్లు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అదే విధంగా పట్టణంలోని 17వార్డులోని పలువురు యువత బీఆర్‌ఎస్‌లో చేరారు.



ఆర్థిక సాయం అందిస్తున్న లక్ష్మీనర్సవ్వ, శ్రీనివాస్

## మృతురాలి కుటుంబానికి చేయూత

బచ్చన్నపేట, నవంబర్ 19 : మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన ధరణి మహిళా మాక్స్ సొసైటీ సభ్యురాలు ఆర్మల్ల ఎల్లవ్వ మృతి చెందింది. పాలకవర్గ సభ్యురాలు లక్ష్మీనర్సవ్వ, కోఆర్డినేటర్ శ్రీనివాస్ తక్షణ సాయంగా ఎల్లవ్వ కుటుంబానికి రూ.5వేలు అందించారు. సంఘం బాధిత కుటుంబానికి ఆసరాగా ఉంటుందని ధరణి సీఈవో పన్నీరు సత్యం వెల్లడించారు.